29న మార్టేరులో కిసాన్‌మేళా

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఈ నెల 29న మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థలో కిసాన్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎడిఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, దాడిశెట్టి రాజా, కొట్టు సత్యనారాయణ, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవిఎస్.నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ కవురు శ్రీనివాస్, నరసాపురం ఎంపి కనుమూరి రఘురామకృష్ణంరాజు, ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

అన్నదాత ఆందోళన..!

వేసవిలోనూ వీడని వర్షాలు
పంటలపై తీవ్ర ప్రభావం
పొగాకు, మామిడి, మొక్కజొన్న రైతులు గగ్గోలు
వడగళ్ల వానతో జీలుగుమిల్లి మండలంలో 150 ఎకరాల్లో పొగాకు బుగ్గి
వరి దిగుబడిపై ప్రభావం చూపనున్న వర్షాలు

జీలుగుమిల్లి మండలంలో వడగళ్ల వానకు దెబ్బతిన్న పొగాకు పంట

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వేసవిలోనూ కురుస్తున్న అకాల వర్షాలతో అన్నదాత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చేతికొచ్చిన పంట కళ్లముందే దెబ్బతినడం చూసి కన్నీరుమున్నీరవుతున్నారు. ఇప్పటికే వ్యవసాయం భారంగా మారి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ప్రకృతి వైపరీత్యాలు మరింత కుంగదీస్తున్నాయి. గడిచిన వారం రోజులుగా జిల్లాలో అకాల వర్షాలు పడుతూనే ఉన్నాయి. గురువారం సైతం ఏలూరు జిల్లాలో నూజివీడు, లింగపాలెం, పెదవేగి, ఏలూరు, పెదపాడు, ద్వారకాతిరుమల, ముదినేపల్లి, ముసునూరు, కైకలూరు, కలిదిండి తదితర మండలాల్లో సరాసరిన 2.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గడిచిన బుధవారం 2.1 మిల్లీమీటర్లు, మంగళవారం 6.6 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. ఈదురుగాలులు, వడగళ్ల వాన భీభత్సం సృష్టిస్తున్నాయి. జిల్లాలో దాదాపు 25 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో పొగాకు సాగవుతోంది. పనల మీద కొంత పంట ఉండగా కోత దశలో మరికొంత ఉంది. జీలుగుమిల్లి మండలంలో వడగళ్ల వానలకు మునగలపల్లి గ్రామంలో దాదాపు 150 ఎకరాల్లో పంట దెబ్బతింది. వర్షాలకు పొగాకు ఆకులన్నీ దెబ్బతిన్నాయి. రైతులు ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి, కౌలు నిమిత్తం రూ.20 వేలు ఖర్చు చేశారు. పంటంతా దెబ్బతినడంతో పొగాకు రైతులకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. పొగాకు సాగులో అత్యధికం కౌలురైతులు ఉండటంతో వారంతా లబోదిబోమంటున్నారు. మొక్కజొన్న పంట సైతం పక్వానికి వచ్చి కోతకు సిద్ధంగా ఉంది. ఈదురుగాలులకు పంట నేలకొరిగిపోవడం, పొత్తుల్లోకి వర్షపు నీరు వెళ్లడంతో పంట దెబ్బతినే పరిస్థితి నెలకొంది. జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతోంది. రైతులు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. పంట చివరి దశకు చేరుకున్న తరుణంలో వెంటాడుతున్న వర్షాలు అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పంట దెబ్బతినే పరిస్థితి నెలకొనడంతో కౌలురైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఏలూరు జిల్లాలో 50 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో మామిడి సాగవుతోంది. వర్షాలకు, గాలులకు పిందె దశలో ఉన్న పంటంతా రాలిపోతుంది. వర్షాలకు పూత దెబ్బతింటున్న పరిస్థితి ఏర్పడింది. దీంతో మామిడి రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. అంతంతమాత్రంగా ఉన్న వ్యవసాయం ప్రకృతి వైపరీత్యాలతో మరిన్ని నష్టాలను మిగులుస్తోంది. దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం సైతం సాగు చేసే కౌలురైతులకు అందడం లేదు. దీంతో కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

వరి దిగుబడిపై తీవ్ర ప్రభావం

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వరి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపనున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం వరి పంట ఈనిక, పొట్ట దశలో ఉంది. ఈ తరుణంలో కురుస్తున్న వర్షాల వల్ల 50 బస్తాల దిగుబడి వచ్చే పొలం సైతం 40 బస్తాలు రావడం గగనంగా మారనుంది. ఈనిక దశలో కంకులపైన ఉండే సొంపు వర్షాలకు రాలిపోతుంది. సొంపు రాలిపోతే కంకులు పూర్తిస్థాయిలో పాలుపోసుకునే అవకాశం ఉండదు. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడనుంది. అంతేకాకుండా దోమపోటు ఇబ్బంది ఉండనే ఉంది. రెండు జిల్లాల్లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. దాదాపు 75 శాతం సాగు కౌలురైతుల చేతుల్లోనే ఉంది. ఎకరాకు రూ.40 వేలు వరకూ పెట్టుబడి పెట్టారు. దిగుబడి తగ్గితే రైతులకు పెట్టుబడులు రావడం కూడా గగనంగా మారనుంది. దీంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

వర్షాలకు 12 ఎకరాల్లో పొగాకు దెబ్బతింది

సింహాద్రి శ్రీనివాసరావు, పాములవారిగూడెం

'మది జీలుగుమిల్లి మండలం పాములవారిగూడెం. 12 ఎకరాలు కౌలుకు తీసుకుని పొగాకు సాగు చేశాను. ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పొగాకు పంటంతా దెబ్బతింది. ఎకరాకు కౌలుతో కలుపుకుని రూ.లక్షా 20 వేలు వరకూ పెట్టుబడి పెట్టాను. పంట చేతికొచ్చే సమయంలో కురుస్తున్న వర్షాలతో తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తోంది. ప్రభుత్వం ఆదుకుని పొగాకు రైతులకు న్యాయం చేయాలి.

ఎంఎల్‌ఎ కోటాలో ఎంఎల్‌సిగా జయమంగళ

రెండో ప్రాధాన్యత ఓటుతో గెలుపు - తొలుత ఓడినట్లు ప్రచారం - పంచుమర్తి అనురాధ గెలుపుతో టిడిపి నేతల్లో జోష్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎంఎల్‌ఎ కోటా ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి తరపున జయమంగళ వెంకటరమణ విజయం సాధించారు. నాటకీయ పరిణామాల మధ్య ఆయన గెలుపొందారు. వైసిపి నుంచి పోటీ చేసిన ఏడుగురు ఎంఎల్‌సి అభ్యర్థులకు ఒక్కొక్కరికి మొదటి ప్రాధాన్యతా ఓటుగా 22 ఓట్లు రావాల్సి ఉండగా జయమంగళకు, మరో ఎంఎల్‌సి అభ్యర్థి కోలా గురువులకు 21 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో జయమంగళకు వైసిపి ఎంఎల్‌ఎలు ఝలక్ ఇచ్చారంటూ ప్రచారం సాగింది. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సందర్భంగా కోలా గురువులు గెలిచినట్లు ముందు ప్రచారం సాగింది. కొద్దిసేపటి తర్వాత రెండోప్రాధాన్యత ఓటుతో జయమంగళ గెలిచినట్లు అధికారికంగా ప్రకటించారు.

టిడిపిని వీడి వైసిపి నుంచి గెలుపు

జయమంగళ వెంకటరమణ రాజకీయ నేపథ్యం అంతా టిడిపితోనే కొనసాగింది. అనూహ్యంగా ఎంఎల్‌సి ఎన్నికల ముందు వైసిపిలో చేరి ఎంఎల్‌సిగా గెలుపొందారు. 2004లో టిడిపి తరపున జెడ్‌పిటిసిగా జయమంగళ గెలిచారు. 2009 ఎన్నికల్లో టిడిపి తరపున ఎంఎల్‌ఎ అభ్యర్థిగా కైకలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. 2014లో జయమంగళ టిక్కెట్ ఆశించినప్పటికీ బిజెపి, టిడిపి పొత్తులో భాగంగా కామినేని శ్రీనివాస్ బిజెపి తరపున కైకలూరు నుంచి పోటీ చేసి గెలిచారు. 2019లో మళ్లీ టిడిపి తరపున జయమంగళ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఆయన పని చేస్తున్నారు. ఎంఎల్‌సి ఎన్నికల ముందు అనూహ్యంగా జయమంగళ ఎంఎల్‌సి పదవి హామీతో వైసిపిలోకి జంప్ అయ్యారు. ఎంఎల్‌ఎ కోటా ఎన్నికల్లో ఎంఎల్‌సిగా వైసిపి తరపున పోటీచేశారు. గురువారం జరిగిన ఎన్నికల్లో జయమంగళ వెంకటరమణ ఎంఎల్‌సి గెలుపొందారు.

అనురాధ గెలుపుతో టిడిపి శ్రేణుల్లో జోష్

ఎంఎల్‌ఎ కోటా ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపొందడంతో టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో కొనసాగిన ఉత్కంఠకు అందుకు కారణంగా చెప్పొచ్చు. క్రాస్‌ఓటింగ్ ప్రభావంతో జయమంగళ వెంకటరమణ గెలుపుపై దోబూచులాట నెలకొంది. రెండో ప్రాధాన్యత ఓటుతో గెలవడంతో జయమంగళ ఊపిరి పీల్చుకున్నారు.



నినదిస్తున్న కలెక్టరేట్ ఉద్యోగులు

15వ రోజుకు కలెక్టరేట్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - పాలకోడేరు

ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భీమవరం కలెక్టరేట్ ఉద్యోగులు చేపట్టిన నిరసన గురువారం 15వ రోజుకు చేరింది. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. ఉగాది నాటికి డిఎ ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి డిఎ బకాయిలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి వై.దుర్గా కిషోర్, సూపరింటెండెంట్ ఎస్. సుబ్రహ్మణ్యం, నిజాముద్దీన్‌షా, సీనియర్ సహాయకులు వివి.పెద్ది రాజు, పి.జగన్మోహన్, జి.కళ్యాణి, పి.గౌతమి, సాంబశివరావు, డిటి.సూర్య నారాయణరాజు, జూనియర్ సహాయకులు దివ్య స్మైలీ, సాయి, జీవన్, సుభాష్, రమా, బుజ్జియ్య, సూర్యకాంతం, అనురాధ, మురళీ, సత్య నారాయణ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సిఎంఎలో మొగల్తూరు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - మొగల్తూరు

సిఎంఎ పరీక్షల్లో జాతీయస్థాయిలో మొగల్తూరుకు చెందిన మానేపల్లి హరిక ప్రతిభ కనబర్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అక్కౌంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. కాస్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ విభాగంలో (సిఎంఎ)లో 44వ ర్యాంకు సాధించింది. గ్రామంలో కిరాణా వ్యాపారిగా స్థిరపడిన మానేపల్లి సత్యనారాయణ రోజాకుమారి దంపతుల కుమార్తె హారిక జాతీయ స్థాయి ర్యాంకు సాధించడం పట్ల ఆర్యవైశ్య సంఘ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

కెవిపిఎస్ ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి - భీమవరం

కాకినాడ జిల్లా శృంగవక్షంలో దళితవాడపై దాడి చేసి, దళిత యువకుడు నడింపల్లి రాముని హత్య చేసిన కుల దురహంకారులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు డిమాండ్ చేశారు. దళితులపై హత్యాకాండను ఖండిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం భీమవరంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా క్రాంతిబాబు మాట్లాడుతూ కాకినాడ జిల్లా శృంగవృక్షంలో గ్రామ దేవత జాతరకు వెళ్ళిన దళిత యువకులపై కుల దురహంకారంతో దాడి చేయడమేగాకుండా దళితపేటలోకి వెళ్లి ఇళ్లలో ఉన్నవారిపై దాడి చేసి అనేక మందిని గాయపరిచారన్నారు. ఈ దాడిలో యువకుడు రాము ప్రాణాలు కోల్పోయాడన్నారు. దాడికి నాయకత్వం వహించిన ముఖ్యుల్ని ఇంత వరకూ అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. తక్షణం ఆ గ్రామంలో ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ పర్యటించాలని, ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. మృతుడు రాము కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి మెరుగైన పూర్తి చికిత్సను ప్రభుత్వమే అందించాలని, బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. మృతుడు రాము కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించి రెండెకరాల భూమి, ఉద్యోగం, ఇంటి స్థలంతోపాటు ఇల్లు కట్టి ఇవ్వాలని, ఇతర బాధితులకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ మాట్లాడుతూ దళితపేటపై సామూహిక దాడి జరిగి, దళితులు హత్యకు గురైనా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు చిన్నం చినవాగేశ్వరరావు, గోపీ, నాయకులు చిట్టిబాబు, సతీష్, విజయ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, చిన్న, అర్జున్ పాల్గొన్నారు.

నినదిస్తున్న కెవిపిఎస్ నేతలు

నినదిస్తున్న హమాలీలు, నేతలు

తొలగింపు చట్టవిరుద్ధం

కొనసాగిన ఎపి సీడ్స్ హమాలీల ఆందోళన

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఎపి సీడ్స్‌లో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న హమాలీలను తొలగించడం చట్టవిరుద్ధమని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. గురువారం స్థానిక ఎపి సీడ్స్ హమాలీ కార్మికులను తొలగించి టెండర్ విధానం వేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన ఆందోళనకు పైడిపర్రు పెద్దలు, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా కామన మునిస్వామి, జనసేన నాయకులు అనుకుల రమేష్ మాట్లాడుతూ ఎపి సీడ్స్‌లోని కొంత మంది అధికారులు, పెద్దలు కలిసి కార్మికుల పొట్ట కొట్టడాన్ని ఖండించారు. కార్మిక చట్టాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కురసాల శ్రీనివాస్, బండారు శ్రీను, చీర్ల రాము మాట్లాడుతూ.. పైడిపర్రు ప్రాంత హమాలీ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు ఆపకుంటే తాము సైతం ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, గార రంగారావు, యూనియన్ నాయకులు టి.రామకృష్ణ, జి.త్రిమూర్తులు, పైడిపర్రు పెద్దలు కె.రత్నం, ఎస్.సత్యనారాయణ, వై.శ్రీను, జె.శివ, పి.నాగేంద్ర, డి.నాగేశ్వరరావు, కె.శ్రీను పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఎఎస్‌పి సుబ్బరాజు

రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీల బ్రోచర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - భీమవరం

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జిల్లా అడిషనల్ ఎస్‌పి ఎవి.సుబ్బరాజు అన్నారు. ఈ నెల 30న భీమవరం టౌన్‌హాల్లో జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్, శ్రీ విజ్ఞానవేదిక అధ్వర్యంలో ఎన్‌విఆర్ దాస్ మెమోరియల్ రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్, మెన్స్ ఫిజిక్ ఛాంపియన్‌షిప్, మిస్టర్ ఆంధ్రా ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా గొల్లలకోడేరులోని జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో క్రీడలకు సంబంధించిన బ్రోచర్లను ఎఎస్‌పి సుబ్బరాజు ఆవిష్కరించారు. యువకులంతా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఇటువంటి ఆరోగ్యకర కార్యక్రమాల్లో పాల్గొని తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు బిక్కిన శ్రీనివాస్, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈ నెల 30న సాయంత్రం ఆరు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, 11 విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి విభాగంలోనూ ఆరు బహుమతులను అందిస్తామన్నారు. ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్, మోస్ట్ మస్కులర్ మెన్, బెస్ట్ పోస్టర్ వంటి నగదు అవార్డులను కూడా అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాకేష్, జి.పవన్, మహేష్, ఎం.అజయ్, ఎస్‌కె.బాజ్జీ పాల్గొన్నారు.

భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు త్యాగం చిరస్మరణీయం

వర్ధంతి సభల్లో వక్తలు

ప్రజాశక్తి - భీమవరం

దేశ స్వాతంత్రం కోసం ఉరికంబం ఎక్కి తృణప్రాయంగా ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు త్యాగం చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. స్థానిక ప్రకాశం చౌక్‌లో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బలరాం మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదిరించి, వారి దాస్య శృంఖలాల నుంచి దేశాన్ని విడిపించడానికి నాడు భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మిభాయి, కొమరం భీమ్ వంటి వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు కన్న కలలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు, దోపిడీదారులు దేశం విడిచిపోవాలని నాడు వారు ప్రాణత్యాగం చేస్తే, నేడు అదే సామ్రాజ్యవాదులకు బిజెపి ప్రభుత్వం ఎర్ర తివాచీ పరిచి దేశ సంపదను కొల్లగొట్టడానికి అవకాశం ఇస్తోందని మండిపడ్డారు. అమరవీరుల త్యాగాలకు తూట్లు పొడిచేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. అదాని, అంబానీలకు దేశ సంపదను దోచిపెట్టే విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంఠరావు, జె.సత్యనారాయణ, నాయకులు ఎం.ఆంజనేయులు, ఎస్.శిరీష్‌కుమార్, చెల్లబోయిన సత్యనారాయణ, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం రూరల్: దేశానికి స్వాతంత్రం, సమసమాజం తీసుకురావడానికి చిన్న వయస్సులోనే ఎన్నో పోరాటాలు చేసి భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు తమ ప్రాణాలను బలిదానం చేశారని ఎఎస్‌బివికె కన్వీనర్ వి.రాధాకృష్ణ అన్నారు. గురువారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని క్విట్‌ఇండియా (అమరవీరుల) స్తూపం వద్ద అధికారులు, రిటైర్డ్ ఎంప్లాయిస్‌తో కలిసి విప్లవకారులకు ఆయన నివాళులర్పించారు. ఆనాడు లాలాలజపతిరాయ్‌పై పోలీసుల లాఠీఛార్జి, జలియన్ వాలాబాగ్ మారణకాండ విప్లవకారులను కలచివేశాయని, ఆ నేపథ్యంలో బ్రిటీష్‌వారిపై ప్రతీకార చర్యలతోపాటు స్వాతంత్రం కోసం సాయుధ పోరాటం చేశారన్నారు. దేశ స్వాతంత్రం, సమానత్వం కోసం భగత్‌సింగ్ మతపరమైన వేషధారణను కూడా త్యజించారన్నారు. భీమవరం ఉప ఖజానా అధికారి అల్లూరి రవివర్మ మాట్లాడుతూ చిన్న వయస్సులో మేథస్సుతో వారు చేసిన పోరాటం చారిత్రాత్మకమైందన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం నుండి ఎటువంటి

భీమవరంలో..

క్షమాభిక్షనూ ఆశించకుండా నిజమైన విప్లవకారులుగా దేశం కోసం చిరునవ్వుతో ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరికంబం ఎక్కారన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గాతల జేమ్స్, కార్యదర్శి ఎస్ఎస్ఎన్.రాజు మాట్లాడుతూ వారు ముగ్గురు గొప్ప విప్లవ కారులుగా పోరాడుతూ ఆకలి లేని కుల, మతరహిత సమాజం కోరుకున్నారన్నారు. కార్యక్రమంలో పి.సూర్యనారాయణ, పి.విజయవర్మ, పి.సాగర్, జి.జయరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం: అందరికీ విద్య, ఉపాధి కోసం అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుదామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి రామకృష్ణంరాజు పురపాలకోన్నత పాఠశాలలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెద్దిరాజు మాట్లాడుతూ గత 53 ఏళ్ల నుంచి భగతసింగ్ ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు జూపూడి కేశవరావు హైస్కూల్ నుండి ప్రకాశం చౌక్ వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు, యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి టి.ప్రసాద్, నేతలు పి.మోహిని, యు.వినోద్, బి.గణేష్ పాల్గొన్నారు.

తణుకురూరల్: దేశ భవిష్యత్ కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్, నాయకులు అడ్డగర్ల అజయకుమారి తెలిపారు. గురువారం పట్టణంలో అనేక సెంటర్లలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 92వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ప్రాణాలతో ఉన్నంతకాలం దేశ ప్రయోజనాల కోసమే అమరవీరులు జీవించారన్నారు. బ్రిటీష్ వాళ్లకు లొంగిపోయి క్షమాభిక్ష కోరినవారు నేడు దేశంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు గార రంగారావు, పి.దక్షిణామూర్తి, శ్రీహరి, కామన మునిస్వామి, రామకృష్ణ, ధనలక్ష్మి, త్రిమూర్తులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ 92వ వర్ధంతిని వేల్పూరులోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న భగత్‌సింగ్ సెంటర్ వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, సోరపల్లి రామకృష్ణ, తిరునాథం వెంకటేశ్వరరావు, దున్నే రుద్రనాగేశ్వరరావు, బత్తుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కాళ్ల: నేటి యువత భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం పని చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ అన్నారు. గురువారం ఆ పార్టీ కాళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ మాట్లాడగా నాయకులు మండా సూరిబాబు, తిరుమాని శ్రీను, పుట్టబోతుల మధు, నిమ్మల అంజి పాల్గొన్నారు.

వీరవాసరం: నవుదూరు సెంటర్ వద్ద భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురు వర్ధంతిని పురస్కరించుకుని గురువారం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు జుత్తిగ నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బళ్ల చినవీరభద్రరావు మాట్లాడగా కేతా జ్యోతిబసు, కిలాడి సత్యనారాయణ, మైగాపుల త్రిమూర్తులు, పాలా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యలమంచిలి: భగత్‌సింగ్ వర్ధంతిని చించినాడ అరుంధతీపేటలో ఘనంగా నిర్వహించారు. ముందుగా

ఆచంటలో

భగత్‌సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ మాజీ నాయకులు బాతిరెడ్డి జార్జి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు తెన్నేటి స్టాలిన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ నేత కానేటి బాలరాజు మాట్లాడారు. కార్యక్రమంలో దేవ సుధాకర్, గొల్ల ఏడుకొండలు, మాసవరపు సుబ్బారావు, మురాల రాజేష్, పల్లేరు వెంకటస్వామి సామ్యూల్ రాజు, విజయకుమార్, తెన్నేటి శివాజీ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆచంట: భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురు వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యాన కాగడాల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక మార్కెట్ నుండి రామేశ్వర స్వామి సత్రం మీదుగా ఆచంట కచేరి సెంటర్ వరకు ఈ ప్రదర్శన సాగింది. అనంతరం కచేరీ సెంటర్లో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి డివైఎఫ్ఐ నేతలు రాయపల్లి మధుకిరణ్, తమరాపు దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుసుమే జయరాజు అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌విఎన్.శర్మ మాట్లాడుతూ అమరవీరుల పోరాట స్ఫూర్తితో నేడు దేశాన్ని కులం, మత ప్రాతిపదికన విడదీసి పాలిస్తున్న మతోన్మాద పాలకపక్షాలపై పోరాడాలన్నారు. ఉపాధి అవకాశాలు లేక కోట్లాది మంది నిరుద్యోగ యువత తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇందుకూరి సూర్యనారాయణరాజు, తోటపల్లి సత్యనారాయణ, కేతా భవానీశంకర్, సిర్రా నర్సింహమూర్తి, పి.మోహన్‌రావు, వద్దిపర్తి అంజిబాబు, బొర్రా ధర్మారావు, మానుకొండ రాంబాబు, కొండేటి రాఘవులు, కారిపిల్లి రాజు, మన్నె బ్రహ్మేశ్వరరావు, దాసిరెడ్డి కోటేశ్వరరావు, సిర్రా విఘ్నేశ్వరరావు, బాలల సంఘం నాయకులు శ్రీపాద ప్రజ్వల, శ్రీపాద ప్రభవ తదితరులు పాల్గొన్నారు.

ఉండి: అతి చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ చిరస్మరణీయుడని సిపిఎం చెరుకువాడ నాయకులు చీర్ల శేషు అన్నారు. స్థానికంగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చీర్ల శ్రీనివాస్, పడమటి ఆంజనేయులు, డొల్ల సంపతరావు, రామకూరు వెంకటరత్నం పాల్గొన్నారు.

నరసాపురం: నేటి యువతకు భగత్ సింగ్ స్ఫూర్తిదాయకులని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు అన్నారు. గురువారం సాయంత్రం మీరాస్మారక గ్రంథాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ అధికారుల నిరంకుశత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న ధీరుడు భగత్‌సింగ్ అని అన్నారు. కార్యక్రమంలో మంచిలి నీలకంఠం, పొగాకు నారాయణరావు, పొన్నాడ రాము, పి.సాయికృష్ణ, అడ్డాల రమేష్, గూడూరి ఏడుకొండలు, దిడ్ల శ్రీను, నేలపూడి రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆకివీడు: అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగజీవులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ అని అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోపాలన్ మాట్లాడుతూ అమరవీరుల స్వాతంత్ర పోరాట ఫలితంగా నేడు మనం స్వాతంత్ర ఫలాలు పొందుతున్నామన్నారు. అయితే నేడు దేశంలో ప్రజలు మతతత్వ, కార్పొరేట్ శక్తుల చేతుల్లో నలిగిపోతున్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు, నేతలు బంకు రాజు, సందక సూరిబాబు, బివి.వర్మ, గేదెల ధనుష్, డోకల రవితేజ, కె.గౌరినాయుడు పాల్గొన్నారు.

పెనుగొండ: ప్రస్తుత పరిస్థితుల్లో భగత్‌సింగ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం నేత షేక్ పాదుషా అన్నారు. గురువారం స్థానిక కార్యాలయం వద్ద భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, గుర్రాల సత్యనారాయణ, మాదాసు నాగేశ్వరరావు, నీలాపు ఆదినారాయణ, నాగిశెట్టి గంగారావు, శీలం యేసు పాల్గొన్నారు.

వేండ్రలో అపూర్వ సమ్మేళనం

ప్రజాశక్తి - పాలకోడేరు

వేండ్ర ప్రాథమిక పాఠశాలలో 1983 - 84లో ఐదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఉగాది పండుగను పురస్కరించుకుని కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం, చదువునేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకోవడం జీవితంలో మర్చిపోలేమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఒకరికొకరు మాట్లాడుకుని, హుషారుగా ఆడి పాడారు. సహపంక్తి భోజనాలు చేసి, స్వీయ చిత్రాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎడి కృష్ణ, డివి సుబ్బరాజు, పిహెచ్ విశ్వనాథరాజు, కె.విజయకుమార్, ఎం.రమేష్‌రాజు, జె.శ్రీనివాసరావు, డిహెచ్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ప్రజాశక్తి - ఆచంట

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించకపోతే రానున్న ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెబుతామని ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లాల పరిశీలకులు, రాష్ట్ర సీనియర్ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు హెచ్చరించారు. ఆచంట పెదపేటలో గురువారం నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దిగమర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఉద్యమాల్లో ఎదిగి ఇతర రాజకీయ పార్టీలకు వెళ్లిన నాయకులను ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ కసపాల పెద్దరాజు, ఐయ్యారపు రాజేశ్వరరావు, చదలవాడ రామారావు సంపతరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెనుమంట్ర

పెనుమంట్ర ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఒ మేరీ ఎలిజబెత్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నిన్నటి వరకూ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అత్తిలి, ఇరగవరం మండలాలు తణుకు ప్రాజెక్టులోకి మార్పు జరిగినట్లు తెలిపారు. అంతేకాకుండా పెనుమంట్ర ప్రాజెక్టు పరిధిలోకి ఆచంట మండలం కలవడంతో పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వెలగలేరు, వన్నెంపాలెం, ఏలురుపాడుల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు, మలపల్లి, సిద్ధాంతం, ఆచంట రావిగుంట, ఆచంట నూక్సలిలో, ఆచంట పెద్దపేటలో అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 29వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మొగల్తూరు: మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలో నరసాపురం, మొగల్తూరు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ బి.ఊర్మిళ సూచించారు. ఇతర వివరాలకు మొగల్తూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అభ్యర్థులు ఈనెల 29వ తేదీ సాయంత్రంలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పోలవరం ప్రాజెక్టుకు అరకొర నిధులు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం అరకొర నిధులు విడుదల చేస్తోందని, ఇది సరికాదని అఖిల భారత అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు లంక కృష్ణమూర్తి తెలిపారు. అఖిల భారత అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర కమిటీ సమావేశం భీమవరంలోని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం వద్ద లంక కృష్ణమూర్తి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆనాడు రూ.70 కోట్లతో ప్రాజెక్టు పూర్తవుతుందని చౌదరి రామ్మూర్తి చెప్పారని, ప్రస్తుతం దాని వ్యయం 70 వేల కోట్ల రూపాయలకు చేరిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఖర్చంతా కేంద్రమే భరిస్తుందని విభజన చట్టంలో పేర్కొన్నారని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అరకొర నిధులు కేటాయిస్తూ వస్తోందని తెలిపారు. ఇంకో పది సంవత్సరాలకు గాని ప్రాజెక్టు పూర్తయ్యే పరిస్థితులు కనబడడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో దండు శ్రీనివాసరాజు, కనుమూరి వెంకటపతిరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు లూథరన్ విద్యార్థులు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

ఈనెల 21న భీమవరంలో లూథరన్ హైస్కూల్ గ్రౌండ్లో వ్యవస్థాపక మహోత్సవ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో విద్యార్థులు పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో లంకలకోడేరు ఎంపిపి స్కూల్ విద్యార్థులు గ్రామీణ బాలల సంరక్షణ (టిబి కేర్ సెంటర్) పేరున నిర్వహించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ క్రమంలో ఈనెల 28న అమరావతిలో జరగనున్న పోటీల్లో ప్రాజెక్టును ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా కామన గీతిక, వాసా నందిని, వీరా నందిని మాట్లాడారు. వారిని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జిబిజె.ప్రసాద్‌రావు అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన నిలవాలని ఆకాంక్షించారు.

టిడిపి బలోపేతానికి కృషి

పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

టిడిపి భీమవరం పట్టణాధ్యక్షునిగా ఎన్నికైన ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు నేతలతోకలిసి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు పార్టీ ఆదేశాల మేరకు నియమించిందని ఆయనపై బాధ్యత నిలిపినందున, పదవుల్లో ఉన్న వారందరూ టిడిపి బలోపేతానికి కృషి చేయాలన్నారు. పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన తోట సీతారామలక్ష్మికి, నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లబోయిన గోవింద్, మద్దుల రాము, కొండ్ర శ్రీనివాస్, పచ్చమట్ల సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జీవితం ఆదర్శనీయం

గణపవరం : భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శమని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అన్నారు భగత్‌సింగ్ వర్ధంతి సభను స్థానిక కాలేజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.మధు రాజు, అధ్యాపకులు, అక్కిరాజు, స్వరూప రాణి, వెంకట్రావు, రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

పాలకొల్లు : పట్టణంలోని జివిఎస్‌ఎమ్‌ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో ఆర్‌సివి పాలకొల్లు రైజింగ్ క్లబ్ వారిచే భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మాని కావలి మాట్లాడుతూ. స్వాతంత్ర్య పోరాటంలో వ్యక్తిగత చరిత్ర నింపిన వీరులు భగత్‌సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వసంత లక్ష్మి, రేవతి మీనాక్షి, దీప్తి, హెచ్‌ఎం రాయపూడి భవానీ ప్రసాద్, శశికళ, త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఆకివీడు : భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం గౌరవ నివాళి కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సంఘాల కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకూ కాగడాలతో కార్యకర్తలు ప్రదర్శనగా వచ్చారు. భగత్‌సింగ్, రాజగురు సుఖదేవులకు ఈ సందర్భంగా కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గేదెల ధనుష్, డి.రవితేజ, బి.వి.వర్మ, ఎవివల్లి రాంబాబు పాల్గొన్నారు.

డ్రోన్ స్ప్రేయింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఉండి

పెదపులిపాకలో మండల వ్యవసాయ అధికారి సంధ్య అధ్యక్షతన డ్రోన్ స్ప్రేయింగ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జెడి.వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఐదుగురు చొప్పున రైతులు గ్రూపుగా ఏర్పడి ప్రభుత్వం అందించే రాయితీ 40 శాతం, బ్యాంకు రుణం 50 శాతం పోను కేవలం 10 శాతం సొమ్ముతోనే డ్రోన్లు కొనుగోలు చేసే అతి తక్కువ ఖర్చుతో తమ పొలానికి స్ప్రే చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఒక యూనిట్‌గా ఉన్న 20 ఎకరాల వరి పొలానికి డ్రోన్ స్ప్రే ఏ విధంగా చేయాలో రైతులకు ప్రయోగపూర్వకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ఆకివీడు వ్యవసాయ సహాయ సంచాలకులు కెఎస్ఎస్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్కులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్కులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సర్పంచి తాడిపర్తి ప్రియాంక

వాటర్‌ప్లాంట్ పున:ప్రారంభం

ప్రజాశక్తి - పెనుమంట్ర

వాటర్ ప్లాంట్ ద్వారా అతి తక్కువ ధరకు స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నట్లు పెనుమంట్ర సర్పంచి తాడిపర్తి ప్రియాంక అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ పరిధిలో ఉన్న వాటర్ ప్లాంట్‌ను పున్ణప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ 2009లో అత్తిలి ఎంఎల్‌ఎగా చెరుకువాడ శ్రీరంగనాథరాజు పనిచేసిన సమయంలో గ్రామీణ నీటిపారుదుల సరఫరా, పారిశుధ్య విభాగంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించేందుకు వాటర్ ప్లాంటు అందుబాటులో ఉండేదని తెలిపారు. అనివార్య కారణాల వల్ల ప్లాంట్ మూతపడిందన్నారు. ప్లాంటును తిరిగి పునరుద్ధరించేందుకు బోర్డు సభ్యులు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో ఉపసర్పంచి భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు సౌజన్యంతో వాటర్ ప్లాంట్ పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రజలకు అతి తక్కువ ధరకు స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి, ఎంపిటిసిలు, బోర్డు సభ్యులు, వైసిపి నాయకులు, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని రాజకుమారి మృతి

ప్రజాశక్తి - పోడూరు

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో (బాయ్స్) సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న పాలపర్తి రాజకుమారి అనారోగ్యంతో ఏలూరు ఆశ్రమం ఆసుపత్రిలో గురువారం మరణించారు. ఆమె భర్త నెరుడేమిల్లి సత్యనారాయణ కూడా వేడంగిపాలెం యుపి స్కూల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. మండల విద్యాశాఖాధికారి ఎఎస్‌కెవి ప్రేమజ్యోతి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పూలఖండం శ్రీనివాస్, యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.నాగరాజు, డి.క్షేమమూర్తి, ఎస్‌టియు మండల అధ్యక్షులు కె.డేవిడ్‌రాజు, యుటిఎఫ్ నాయకులు టి.వెంకటేశ్వరరావు, ఎంవి.రాజశేఖర్, మండల ఉపాధ్యాయులు రాజకుమారి భౌతికకాయన్ని సందర్శించి నివాళులర్పించారు.

పెనుగొండలో వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - పెనుగొండ

పెనుగొండలో శెట్టి బలిజ సంఘం వ్యవస్థాపకులు దొమ్మేటి వెంకట్‌రెడ్డి 170వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేండ్రవారివీధిలో ఏర్పాటు చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శెట్టి బలిజలు అందరూ ఐక్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి బలిజ, గౌడ సంఘం అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, కుడుపూడి సత్యనారాయణ, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు పాల్గొన్నారు.

వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన

పాలకొల్లు రూరల్:లంకలకోడేరు గ్రామంలో మండల కన్వీనర్ మైఖేల్‌రాజు ఆధ్వర్యంలో వాలంటీర్లకు, సారథులకు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కెసిఎస్ కన్వీనర్ పార్సి వెంకటరత్నం విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చంటి రాజు, కర్ని జోగయ్య, సచివాలయ కన్వీనర్ ఏనుగుపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేటి నుంచి మొగల్లులో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 24వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ పాలకోడేరు మండలం మొగల్లు గ్రామంలో ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.జగపతిరాజు చెప్పారు. గురువారం ప్రిన్సిపల్ ఛాంబర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. 24వ తేదీన జరిగే ప్రారంభ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ ముఖ్యఅతిథిగా, గ్రామ పంచాయతీ సర్పంచి ఎం.కృష్ణకుమారితో పాటు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులను చైతన్యం చేసేందుకు పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్-ఎస్ కోఆర్డినేటర్ ఆర్.కృష్ణచైతన్య పాల్గొన్నారు.

సీసలిలో అన్నదానం

కాళ్ల:సీసలి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రస్ట్ బోర్డు ఛైర్‌పర్సన్ తోరం అనంతలక్ష్మి సత్యవతీదేవి ఆధ్వర్యంలో సాయిబాబాకు అన్నాభిషేకం చేశారు. అనంతరం బాబా మందిర సేవకుల ఆర్థిక సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు.

'పాస్టర్‌పై అగ్రకులాల దాడి తగదు'

ప్రజాశక్తి - ఉండి

దళిత కుటుంబ పాస్టర్‌పై అగ్రకులాల దాడి తగదని ఎఫ్‌ఎఫ్‌సిఐ నేషనల్ ప్రెసిడెంట్ పీటర్ పుట్ట, వెల్ఫేర్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ అన్నారు. చెరుకువాడలో చర్చి నిర్మాణంపై అగ్రకులస్తులు దాడి చేసి అడ్డుపడడంతో క్రిస్టియన్ ఫెడరేషన్ గురువారం తహశీల్దార్ ఎం.రవీంద్ర కుమార్‌కు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం పీటర్ పుట్ట, ఇస్మాయిల్ విలేకరులతో మాట్లాడారు. చర్చి నిర్మాణం పనులు జరగనివ్వకుండా అడ్డుకుని, పాస్టర్ హేమ కుమార్ కుటుంబాన్ని వేధించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవ సంస్థలను ఐకమత్యం చేసి పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా ప్రెసిడెంట్ స్టాన్లీ థామస్, పొలిటికల్ ప్రెసిడెంట్ రాజేష్ ఖన్నా, జిల్లా సెక్రటరీ యేవేలు రాజు తదితరులు ఉన్నారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

తాడేపల్లిగూడెం : కార్యక్రమంలో మాట్లాడుతున్న నేతలు

ప్రజాశక్తి - ఆచంట

పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రికా రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని, పాత్రికేయులపై దాడులను అరికట్టాలని ఐజెయు మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కొలిశెట్టి వీరవెంకట తాతారావు తెలిపారు. గురువారం సేవ్ జర్నలిజం డే కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ తహశీల్దార్‌కు విలేకరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ ప్రతిరోజూ జర్నలిస్టులపై ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. జర్నలిస్టులందరూ ఐకమత్యంగా ఉండి జర్నలిజం వృత్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ఆచంట నియోజకవర్గ అధ్యక్షులు వనం సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోడపాటి నాగేశ్వరరావు, పరువు మోహన్, కె.సాగర్, ఎంపిపి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నరసాపురం : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఎపి డబ్ల్యూజె పిలుపుమేరకు నరసాపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తరపట్ల ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సబ్‌కలెక్టర్ సూర్యతేజకు ప్రెస్‌క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలతో సంబంధం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, కరోనా సమయంలో మరణించిన జర్నలిస్టు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని తెలిపారు. ప్రజలకు వార్తలు చేరవేయడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వినతిపత్రంపై సబ్‌కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తణుకురూరల్ : పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టుల భద్రతకు కేంద్రంలో, రాష్ట్రంలో ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు బెల్లంకొండ బుచ్చిబాబు, కొడమంచిలి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షహీద్ భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో గురువారం తణుకు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సేవ్ జర్నలిజం డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ పిఎన్‌డి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం నుండి మీడియాను తప్పించాలన్నారు. ఐటి నిబంధనల ముసుగులో డిజిటల్ మీడియాకు సమస్యలను సృష్టించడం మానుకోవాలన్నారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.దొరబాబు, తులా భాస్కర్, బి.శ్రీనివాస్, ఎసిఎన్ రాజా, ఆర్.బద్రి, ఆకేటి.రాంబాబు, డి.శ్రీనివాస్, అనుకుమార్, సిహెచ్‌డి.రాజశేఖర్, ఎంవి.కుమార్, సతీష్, ప్రసాద్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : పత్రికారంగాన్ని కాపాడుకోవాలని ఐజెయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా గురువారం 'సేవ్ జర్నలిజం డే' నిర్వహించారు. ఈ మేరకు గూడెం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సిపాయిపేట భవననిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చిక్కాల రామకృష్ణ, ఐజెయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఓసూరి వీర్రాజు, సిఐటియు నాయకులు చింతకాయల బాబూరావు, బీమా ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకుడు జి.బాపయ్యశర్మ, తదితరులు మాట్లాడారు. పత్రికారంగాన్ని కాపాడుకుంటేనే ప్రజాస్వామ్య హక్కులు నిలుస్తాయన్నారు. అనంతరం ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథరెడ్డి మృతికి తొలుత సంతాపం తెలిపి, భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత వెంకటస్వామికి నివాళి

ప్రజాశక్తి - పాలకొల్లు

యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ స్థానిక ఎస్‌కెపి అండ్ పివిఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. యుటిఎఫ్ అధ్యక్షులు వై.ప్రభాకర్ శాస్త్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకెవి రామభద్రం హాజరయ్యారు. పట్టణ ప్రధాన కార్యదర్శి కె.త్రినాథ్, ఇతర కార్యకర్తలు వెంకటస్వామి ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.

పోషకాహారంపై అంగన్‌వాడీల ప్రదర్శన

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పలు గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు గురువారం పోషకాహారంపై అవగాహన ప్రదర్శన చేశారు. పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

కంప్యూటర్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ఆకివీడు

దుంపగడప వివి.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.సుజాత తెలిపారు. తమ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులు బోధించేందుకు అర్హులైన అధ్యాపకులు కావాలని తెలిపారు. ఎంఎస్‌సి కంప్యూటర్స్ పాసై నీట్‌లో అర్హత పొందిన వారై ఉండాలన్నారు. ఎంటెక్ ఉత్తీర్ణులైన వారు కూడా అర్హులేనని తెలిపారు.

బాధితులకు వసుధ ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి - పాలకొల్లు

కిడ్నీ సమస్యతో బాధపడుతున్న చింతపర్రుకు చెందిన జి.బుద్దేశ్వరరావుకు వసుధ ఫౌండేషన్ తరపున రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. అలాగే పాలకొల్లు లక్ష్మీనగర్‌కు చెందిన ర్యాలీ సుగుణ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు రూ.10 వేలు అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగా నరసింహారావు, పెన్మత్స బుద్ధరాజు చేతుల మీదుగా ఇద్దరి సాయం అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలివే

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ బళ్ల సురేష్ కుమార్ తెలిపారు. విద్యుత్ సరఫరా లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో సరఫరా నిలిదేనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

శ్మశానవాటిక సమస్యను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆకివీడు

దొరగారి చెరువు వెనుక శ్రీనగర్‌కాలనీని ఆనుకుని ఉన్న శ్మశానవాటిక స్థలాన్ని విస్తరించి, అభివృద్ధి చేసి ప్రహరీ నిర్మించాలని సిపిఎం నాలుగో శాఖ సమావేశం తీర్మానం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నాయకులు నల్ల శీను, పెంకి అప్పారావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో తవిటి నాయుడు పాల్గొని మాట్లాడారు. శ్మశానవాటిక ఇరుగ్గా ఉందని, ఒకరి ఖననానికి తవ్వుతుంటే మరో మృతదేహం బయటపడే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ వలీ, ముమ్వా శీను పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఉచిత బస్సు సౌకర్యం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఏప్రిల్ 3 నుండి 18వ తేదీ వరకూ జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడుపుతున్నట్టు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.వీరయ్య చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఇంటి నుంచి పరీక్షా కేంద్రానికి ఉచిత ప్రయాణానికి అనుమతిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు జిల్లాలోని డిపోలకు పంపించామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పోడూరు

కార్మికుల సమస్యలపై ఏప్రిల్ 5న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోడూరులో రౌండ్‌టేబుల్ సమావేశం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బొంతు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ముడే మోజేష్, సిఐటియు మండల అధ్యక్షులు బూరాబత్తుల వెంకట్రావు, జిల్లా కమిటీ సభ్యులు పిల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

త్వరలోనే వైఎస్ఆర్ ఆసరా నిధులు జమ

ప్రజాశక్తి - మొగల్తూరు

స్వయం సహాయక సంఘ సభ్యుల బ్యాంకు ఖాతాలకు వైఎస్ఆర్ ఆసరా మూడో విడత నిధులు తొందర్లోనే జమకానున్నాయని ఎపిఎం ఎం.సుభాషిని అన్నారు. మొగల్తూరు, కొత్తట గ్రామాల్లో స్వయం సహాయక సంఘ సభ్యులతో వైఎస్ఆర్ క్రాంతి పథం ఎపిఎం అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని 1566 గ్రూపులు ఉన్నాయని వారి ఖాతాలకు తొందరలోనే నగదు జమవుతుందని తెలిపారు. కార్యక్రమాల్లో సిసి సుదర్శన్, వెల్ఫేర్ అసిస్టెంట్ సువర్చల విఒఎలు పాల్గొన్నారు..

'రాహుల్ గాంధీపై అక్రమ కేసులు అన్యాయం'

ప్రజాశక్తి - కాళ్ల

రాహుల్ గాంధీపై బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని కాంగ్రెస్ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు అన్నారు. గురువారం కాళ్లకూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 223-231/15th FC, NCAP & General/2022-23, Dated. 21-03-2023

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Supply and delivery of JCB mini Excavators, JCB Tracked Excavator, Special purpose vehicle mounted suction machine, Skid steer loader, Sky lift Hydraulic, Dust suppression using tractor mounted with water tanker and sprinkler, Providing Greenery, Providing Model Smart Street & Supply delivery and fixing of Computers and accessories in Municipal Corporation, Eluru"** Total No. of works is **9** with an amount of Rs. **381.99** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 24-03-2023. Last date of receipt of tenders is 06-04-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER,** MUNICIPAL CORPORATION, ELURU

MUNICIPAL CORPORATION, ELURU

Expression of Interest

Dt.21-03-2023

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible Petrol/ Diesel authorized agencies/ dealers for **"Supply and filling of Diesel, Petrol and other Lubricants to the Vehicles of Engineering & Public Health wings of Municipal Corporation, Eluru".**

Bid Documents may obtain from Engineering Section on or before Dt. 10-04-2023 upto 5.00 P.M on payment of Rs. 1,000/- in favour of Commissioner, Municipal Corporation, Eluru in the shape of demand draft. Last date of receipt of Bids is 3.00 P.M. on 12-04-2023. For further details, can be contact Executive Engineer, Municipal Corporation, Eluru, Eluru District (Phone 9849907146).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU

In the Court of the Principal Junior Civil Judge, Tanuku

E.P. No. 70/2022 in **O.S. No. 557/2019**

DHR/ Plaintiff:
Sarakadam Padmavathi
JDR/ Defendant:
(1) Sathi Srinivasa Reddy, S/o. Satyanarayana Reddy, D.No. 3-21, Kommara, Attili Mandalam, PJCJC.

పై నెంబరు E.P. లో మీరు (JDR-1) Order 21, Rule 54 and Rule 66 Notice తీసుకొనకుండా Evade చేయుచున్నందున **ది. 28-3-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కాని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

D.RADHA
D.RAVIKUMAR
Tanuku 23-3-2023 — Advocates, Tanuku, Cell: 9885012183

In The Court Of The Principal Senior Civil Judge :: Eluru

E.P.No. 75/2018
A.A.C.F.No. 82/2012

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep.by its Manager, Kakinada.
...Decree Holder
AND
P.V.S.Subba Lakshmi and Others
...Judgement Debtrs

2వ జె.డి.ఆర్: పుణ్యమూర్తుల వెంకట విశ్వ సుందర రావు, తండ్రి: వెంకట కేశవ కృష్ణారావు, శివ ఎస్టేట్, ప్లాట్ నెం. 401, బి-బ్లాక్, కొత్త అశోక్ నగర్, జూట్‌మిల్ ప్రాంతం, ఏలూరు.

పై నెంబరు అమలు గ్రంధములో ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు వారి ఎదుట **ది. 03-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు వేలం నిర్వహించబడును.** ఆసక్తి కలవారు వచ్చి పాడుకొనగలరు. వివరములకు డిక్రీ హోల్డర్ గారి అడ్వకేట్ గారి ఆఫీసులో తెలియజేయబడును.

SCHEDULE OF PROPERTY BELONGING TO 2nd J.D.R

All that the pieces and parcel of that residential site situated at West Godavari District, Eluru Sub Rigistrar Office, Uppugudem Village, Denduluru Mandal having S.No. 403/2 covered by an extent of 1300 Sq. Yards of vacant site is bounded by: ***North:*** 12 Ft. Wide Joint way Ft. 157.9. ***South:*** Site of Bakkatattu Adiaiah Ft. 157.9. ***East:*** Site of Executant Ft. 74.2. ***West:*** Road Ft. 74.2.

Within the above boundaries an extent of 1300 Sq. Yards of vacant site with all super structures, water ways, common ways and easementery rights.

DHR Value : Rs.6,00,000/-
Amina Value : Rs.9,00,000/-
JDR Value : Not Given

పి.పూర్ణ చంద్రజోషి
అడ్వకేట్, ఏలూరు. సెల్: 98481 73333

HIGH COURT OF ANDHRA PRADESH AT :: AMARAVATHI

AS.NO. 134/2022

Between :
Smt.D.Lakshmi Devi ....APPELLANT
AND
Uppalapati Padmanabha Raju & others ....RESPONDENTS

To
1) Smt.Dantuluri Rohini D/o Late. Lakshmipathi Raju, R/o Kowada (village) West Godavari Dist.,- 534 202.
2) Smt.Dantuluri Indira D/o Late. Lakshmipathi Raju, R/o Avanam (village) Bhogapuram (Mandal) - 535 216 Vizianagaram Dist.,

Madam

My client Smt. D.Lakshmi Devi filed AS.No.134/2022 on the file of Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi against Judgment and Decree Dt.19.07.2016 in OS.No.206/2007 on the file of court of XIII Addl.District Judge, Gajuwaka. You arrayed as respondent Nos.5 and 6 in the said appeal. The said appeal is now stands posted to **19.04.2023** for your appearance either in person or through advocate on that day at **10.30** AM, failing which, the appeal would be decided in your absence.

(BY ORDERS OF HONOURABLE HIGH COURT)

Sd/- **G. PADMAVATHI SRINIVAS**
COUNSEL FOR APPELLANT
HIG-463, HOUSING BOARD COLONY,
NEAR.CHURCH CENTRE,
BHAVANIPURAM
VIJAYAWADA
PHONE: 7032870159

గ్రామపంచాయతీ కార్యాలయము - పెదఅమిరం

రి.క.నెం. టెండరు/2023 — **సీల్డు టెండరు నోటీసు** — తేది. 23-03-2023

ది.28-03-2023 సంవత్సరం తేదీ మంగళవారం మధ్యాహ్నం 03:00 గం॥ల వరకు దిగువ సంతకము దారునిచే ఈ దిగువ షెడ్యూలు దాఖలా కాంట్రాక్టు పనులు, అయిటములు సరఫరా నిమిత్తము సీల్డు టెండర్లు స్వీకరించి అదే రోజు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. ధరావత్తులు చెల్లించని, అసంపూర్తి, దిద్దివేతలు, కొట్టివేతలు గల టెండర్ల టెండరు తిరస్కరించబడును. ఎట్టి కారణము చూపకనే ఏ టెండరునైనా ఆమోదించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారములు గలవు. వివరములు ఈ దిగువ సంతకముదారు నుండి ఈ కార్యాలయం పని వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చు.

వ.నెం	పని వివరములు	కాలపరిమితి	పనివారి వివరము	ధరావతు
1	ప్రజారోగ్య పనివారు ఏజెన్సీ ద్వారా	2023-24	20 మంది	20000/-
2	నీటి సరఫరా పనివారు, ఎలక్ట్రిషియన్ పనివారు	2023-24	19 మంది	200/-చొప్పున
3	SWM షెడ్ వాచ్ మెన్	2023-24	01	200/-
4	నీటి సరఫరా సామాగ్రి సరఫరా	2023-24	-	10000/-చొప్పున
5	ప్రజారోగ్య సామాగ్రి సరఫరా	2023-24	-	10000/-చొప్పున
6	విద్యుత్ అవసర విడిభాగముల సరఫరా	2023-24	-	10000/-చొప్పున
7	స్టేషనరీ సామాగ్రి సరఫరా	2023-24	-	10000/-చొప్పున

సం/- **డొక్కు సోమేశ్వరరావు**
సర్పంచ్, పెదఅమిరం,
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా

సం/- **పి.కనకరావు**
గ్రామ కార్యదర్శి, పెదఅమిరం
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా